


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

గురువారం 03 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2




# లక్ష్యంతో శ్రమిస్తే మంచి విజయం వస్తుంది







భానుపురి/ సూర్యాపేట ప్రతినిధి

పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి బాలేంల గ్రామ సమీపంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల నందు సామాజిక అంశాలు, సైబర్ జాగ్రక్త్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై సామాజిక భద్రత, సైబర్ మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా భద్రత, లక్ష్య సాధన, ఉన్నత లక్ష్యాలు మొదలు అంశాల గురించి విద్యార్థులను ఉద్దేశించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విజయానికి మధ్య మార్గాలు ఉండవని నిరంతర కృషి, సాధన చేస్తూ లక్ష్యంతో శ్రమిస్తే జీవితంలో మంచి విజయాలు వస్తాయని తెలిపారు. గొప్ప గొప్ప లక్ష్యాలు, పెద్ద ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని యువత విద్యార్థులు ముందుకు సాగాలని జీవితంలో మంచిగా స్థిరపడాలని అన్నారు. సమాజానికి సేవ చేసే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత ఏకాగ్రతను లక్ష్యాలను కోల్పోతున్నారని తెలిపారు. సాంకేతిక సదుపాయం పెరిగిందని, ఇంటర్నెట్ వేగం పెరిగిందని వీటి ద్వారా సోషల్ మీడియాకు ప్రభావితులై చెడు అలవాట్లకు గురి అవుతున్నారని అన్నారు. సాంకేతికత లో మంచి చెడులను గ్రహించి మంచి మార్గంలో నడవాలని సూచించారు. సైబర్ జాగృక్త కార్యక్రమం ద్వారా సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. పూర్వకాలంలో దొంగలు దొంగతనం చేయాలంటే ఇంటికో దుకాణానికో వెళ్లి తాళాలు పగలగొట్టి గోడకు కన్నాలు పెట్టి దొంగతనాలు చేసే వారిని, ప్రస్తుత కాలంలో దొంగ ఎక్కడికి వెళ్లకుండా తెలివిగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. సాంకేతిక వినియోగం వల్ల ఇంటర్నెట్ విని యోగం వల్ల బ్యాంకింగ్ వివరాలు సెల్ఫోన్ ద్వారానే నిర్వహిస్తున్నామని దీని ఆసరాగా చేసుకునీ సైబర్ మోసగాళ్లు అత్యాశ చూపుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, బహుమతులు ఉన్నాయంటూ, లోన్స్ ఉన్నాయంటూ, ఆన్లైన్ వ్యాపారం అంటూ ఆశ చూపుతూ, డ్రగ్స్ కేసులో మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామంటూ భయపెడుతూ వ్యక్తిగత వివరాలను బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించి సైబర్ మోసాలకు గురి చేస్తూ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వాటి నుండి యువత ప్రజలు విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని అపరిచితులు ఎవరైనా వ్యక్తిగత వివరాలను అడుగుతే ఇవ్వకూడదని తెలిపారు. ఈ విషయాల పట్ల తల్లిదండ్రులను ఇతరులను విద్యార్థులు చైతన్యవంతం చేయాలని అన్నారు. విద్యార్థులు మహిళల రక్షణలో పోలీస్‌అక్క కార్యక్రమం



ద్వారా పటిష్టంగా పనిచేస్తున్నామని షీ టీమ్స్ భరోసా సెంటర్ సిబ్బంది పని చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, షీ టీమ్స్ ఎస్సై నీలిమ, పోలీసు సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు



భానుపురి /సూర్యాపేట టౌన్.

సూర్యాపేట పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత మరియు విద్యార్థుల ఉత్తమ ప్రవర్తనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, సూర్యాపేట టౌన్ సీఐ వెంకటయ్య ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుత సాంకేతిక కాలంలో విద్యార్థులు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలు వ్యక్తిగత వివరాలను ఎవరికీ షేర్ చేయకూడదని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. టౌన్ సీఐ వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన ఉత్తమ ప్రవర్తనను అలవర్చుకుని, ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17 వ వర్ధంతి వేడుకలు

భానుపురి /సూర్యాపేట టౌన్


జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం సూర్యాపేట పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని అన్నారు. అందరికీ ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని, 108 అంబులెన్స్ లు కూడా వైఎస్ఆర్ హయాంలోనే మొదలైనాయని వారు అన్నారు. దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో సూర్యపేట నియోజ కవర్గంలో ఆరువేల ఇందిరమ్మ ఇళ్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వారు అన్నారు. గత పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదని వారు విమర్శించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయాన్ని పండుగలా మార్చారని, సాగునీటి



ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి, రైతులకు ఉచిత కరెంటు అమలు చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతమల్ల రమేష్, బైరు వెంకన్న, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కౌన్సిలర్లు నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి, గుణగంటి సతీష్,పారుక్,రాపర్తి శ్రీనివాస్, బండారు వెంకన్న , అనంతుల యాదగిరి, పంతంగి దశరథ , దివ్య, నీడ్స్ సాజిద్ , సత్యనారాయణ రెడ్డి, పిడమర్తి శంకర్, నరేందర్ నాయుడు యూత్ కాంగ్రెస్ నాయకులు సమీర్, అనిల్ , శివ , అశోక్ , పవన్, సుధీర్, వినయ్, మహేష్, లక్ష్మణ్, వంశీ, శివమణి, డి శివ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

భానుపురి సూర్యాపేట టౌన్



తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలిపై సోషల్ మీడియా వేదికగా కానిస్టేబుల్. అనిల్ చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలపై తెలంగాణ పోలీస్ శాఖ తక్షణమే స్పందించి, ఆయనను విధుల నుంచి తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కుందూరు దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా పార్టీ నాయకులు బుధవారం సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో పోలీసు శాఖకు చెందిన వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, నిజానిజాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం బాధ్యుడు అనిల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మహిళలపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సీనియర్ నాయకులు నకిరేకంటి సతీష్, కోదాడ నియోజకవర్గ ఇంచార్జి సంజీవ్ రావు నాయక్, సూర్యాపేట నియోజకవర్గ నాయకులు నల్లబోలు సైదిరెడ్డి, నాగమణి, ఉప్పాల చారి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజమే పవన్ కళ్యాణ్ లక్ష్యం

భానుపురి/సూర్యాపేట టౌన్

అవినీతి, కుంభకోణాలు లేని సమాజ నిర్మాణమే జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యమని జనసేన పార్టీ జిల్లా నాయకులు ఏవి రావు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జమ్మిగడ్డ జనసేన పార్టీ జిల్లా కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవా లని కోరారు. ప్రతి రూపాయి అర్హులైన ప్రజలకు చేరేలా, అవినీతికి తావులేని సమాజ నిర్మాణం కోసం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కీలక మార్పుకు నాంది పలుకుతారని అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జనసేన పార్టీని మరింత బలోపేతం




చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింతగా పనిచేయాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పలు కూడలిలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో భూక్య సైదులు నాయక్, దండు మధు, సాయి స్వరూప్, ఓరుగంటి జగదీశ్వరి, భూక్య రవి, లింగ నాయక్, సురేష్, సతీష్, సాయి, సైదులు, మనీష్, బాలగిరి, గణేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాలకు అవమానం సహించం

**-సంతు రవిదాస్ విగ్రహానికి నల్లరంగు పూయడం దుర్మార్గం**

**-బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బొజ్జ పరశు రాములు**



భానుపురి /సూర్యాపేట టౌన్

మహనీయుల విగ్రహాలను అవమానించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బొజ్జ పరశురాములు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఖమ్మం ఎక్స్ రోడ్డు వద్ద బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆదేశానుసారం వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. .ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంత్ రవిదాస్ మహారాజ్ వంటి మహనీయుల విగ్రహానికి నల్లరంగు పూయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మహనీయుల ఆశయాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వారి విగ్రహాలను అవమానించడం ద్వారా సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు.రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ మహనీయుల పట్ల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందని, అయితే రాజకీయ విభేదాలను వ్యక్తిగత దాడులకు, అవమానకర చర్యలకు దారితీయడం మంచిది కాదని పేర్కొన్నారు. ఇటీవల బీజేపీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాజకీయ కక్షలకు తావులేకుండా శాంతి యుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రవిదాస్ మహారాజ్ విగ్రహాన్ని అవమానించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహనీయుల గౌరవాన్ని కాపాడు తూ, వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ దళిత మోర్చా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్మథ రెడ్డి, రుక్మా రావు, పాండు రంగాచారి, దోసకాయల పణి నాయుడు, కందుల రమేష్, గుణగంటి పృథ్వి, బాలాజీ నాయక్, దరావత్ రవి, రామచందర్, జానకిరాములు, శివ, ఆఫీసర్ సెక్రెటరీ వర్మ నాయుడు, రోహిత్, కోడి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా మెరుగుకై చర్యలు

భానుపురి/సూర్యాపేట టౌన్



పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాను మరింతగా మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి తెలిపారు. బుధవారం మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి పట్టణానికి నీటి సరఫరా చేసే ప్రధాన పైపులైన్లు, ఇండస్ట్రియల్ వాటర్ ట్యాంకులను ఆమె పరిశీలించారు. ఇమాంపేట నుంచి సూర్యాపేట పట్టణానికి వచ్చే ప్రధాన నీటి సరఫరా పైప్‌లైన్ ద్వారా జరుగుతున్న నీటి ప్రవాహాన్ని ఫ్లో మీటర్ సహాయంతో అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి చైర్ పర్సన్ పరిశీలించారు. ప్రధాన పైపులైన్లలో నీటి ప్రవాహం, సరఫరా సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి పట్టణంలోని వివిధ ప్రాంతాలకు తగిన స్థాయిలో నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు.వేసవి కాలంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆమె అధికారులను ఆదేశించారు. పట్టణంలో నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటికి సత్వర పరిష్కారం చూపే విధంగా మున్సిపల్, మిషన్ భగీరథ శాఖలు సమన్వయంతో పనిచేయాలని చైర్ పర్సన్ సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.హన్మంత రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయం

**-మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**-ఎస్ ఎస్ సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు**



భానుపురి /సూర్యాపేట టౌన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు ఎస్ ఎస్ సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. జలయజ్ఞ పథకం ద్వారా 46 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి రైతులకు రుణ మాఫీ, ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, పెన్షన్, ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక పథకాలకు అంకురార్పణ చేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. వైయస్సార్ ఆశయ సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దివంగత వైయస్సార్, మరో నేత ఆర్ డి ఆర్ కు ఉన్న అన్యోన్యతను గుర్తు చేసుకున్నారు. వీరి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా సాజిద్ ఖాన్ వైయస్సార్ వీరాభిమానిగా రాజశేఖర్ రెడ్డి జయంతి వర్ధంతి వేడుకలు నిర్వహించడం పట్ల ఆయనను అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, కౌన్సిలర్లు బైరు శైలేందర్ గౌడ్, ఎలుగూరి ఇందిరా వీరయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శనగాని రాంబాబు గౌడ్, సీనియర్ నాయకులు లింగారెడ్డి, ఏలుగూరి రవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు గౌస్, జాకీర్ ఇమ్రాన్, కత్తి వెంకన్న, ఫయాజ్, నకిరేకంటి సతీష్,కె కె, వేణు, కృష్ణ, అబ్బాస్,, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అప్పులపాలు

భానుపురి/సూర్యాపేట టౌన్



బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని భారీగా అప్పులపాలు చేశారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి విమర్శించారు. బుధవారం సూర్యాపేటలోని విద్యానగర్‌లో తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రైతుభరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, ఉద్యోగాల భర్తీ, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, పెన్షన్ల పెంపు వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద రోగులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని, పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**-కేసీఆర్ ప్రజా సమస్యలపై మాట్లాడారా?**

మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని వేణారెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు తమ పదేళ్ల పాలనలో చేసిన పనులపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు కార్యక్రమాల్లో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తాయని తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్ బైరు శైలేందర్, ఎల్గూరి ఇందిర వీరయ్యగౌడ్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ నాయకులు శణగాని రాంబాబు, పందిరి మల్లేష్‌గౌడ్, రమాదేవి, నకిరేకంటి వెంకన్న (కేకే), వెన్నపెందర్ నాయుడు, బాలెంల మాజీ సర్పంచ్ రామసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట రైల్వే కోసం ముస్లిం మైనారిటీల భారీ ర్యాలీ

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేటకు రైలు సౌకర్యం కల్పించాలన్న డిమాండ్‌తో కొనసాగుతున్న ఉద్యమంలో భాగంగా ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 4వ తేదీ శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3.30 గంటల వరకు సూర్యాపేట పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు.ఈ మేరకు సీనియర్ జర్నలిస్టు దేగల జనార్దన్ ఆధ్వర్యంలో బుధవారం ముస్లిం మైనారిటీ ప్రముఖులతో సమావేశమై ర్యాలీ నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. సూర్యాపేటకు రైల్వే సౌకర్యం కల్పించాలన్నది ఏ ఒక్క వర్గానికో పరిమితమైన డిమాండ్ కాదని, పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజల అభివృద్ధి, రవాణా అవసరాలకు సంబంధించిన సమష్టి ఆకాంక్ష అని సమావేశంలో అభిప్రాయపడ్డారు. సూర్యాపేటకు రైలు మార్గం సాధించే ఉద్యమంలో ముస్లిం మైనారిటీలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని, శుక్రవారం నిర్వహించే ర్యాలీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సూర్యాపేట ప్రజల ఆకాంక్షను బలంగా తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు ఫసియుద్దీన్, బాసిత్ భాయ్ (ఏఎస్ఐ), అబ్దుల్లా భాయ్ (ఏఎస్ఐ), గయాసుద్దీన్ (ఆర్టీసీ), జలీల్ పాషా (ఆర్టీసీ), పాషా భాయ్ (సీపీఐ), రషీద్ భాయ్ (ఆర్టీసీ)తో పాటు ముస్లిం మైనారిటీ నాయకులు, ప్రముఖులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. సూర్యాపేటకు రైల్వే సాధన కోసం చేపడుతున్న ఉద్యమానికి మతాలు, కులాలు, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# ఆయుత చండి అతి రుద్ర యాగం కు ఆహ్వానం



భానుపురి/వనపర్తి

ఈనెల 30 నుండి సెప్టెంబర్ 13 వరకు పెబ్బేరు రోడ్డు లోని పాల కేంద్రము ప్రక్కన శ్రీకృష్ణ కాలచక్రం ఆధ్వర్యంలో 92వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నందున నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి జిల్లా ఎస్పీ సితారెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కలకొండ రమేష్ చంద్ర ,రాజుయాదవ్, కృష్ణ ఎలిశెట్టి వెంకటేష్, అవినాష్ ఉన్నారు.



# సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు చేయాలని కొనసాగుతున్న దీక్షలు

భానుపురి /సూర్యాపేట టౌన్




బుల్లెట్ ట్రైన్ సాధన కోసం సూర్యాపేటలో జరుగుతున్న ఉద్యమం మరో తెలంగాణ ఉద్యమాన్ని తలపిస్తోందని మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, కౌన్సిలర్ డాక్టర్ రామ్మూర్తి అన్నారు.సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద 20వ రోజు బుధవారం తెలంగాణ మహిళా వేదిక మహిళలు రిలే నిరాహార దీక్షలో పాల్గొనగా దీక్షను ప్రారంభించి సంఘీభావం తెలిపిన మాట్లాడారు. అఖిలపక్షశీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఉద్యమం బుల్లెట్ ట్రైన్ తప్పక వస్తుందనీ ప్రజల్లో నమ్మకం ఏర్పడిందన్నారు.ఉద్యమాల తో ఏదైనా సాధించ వచ్చునని అన్నారు.సూర్యాపేట పట్టణ వ్యాపారస్తులు వివిధ పార్టీల నాయకులు ధర్మార్జున్ ,పెద్ది రెడ్డి భారతమ్మ, రమణాచారి, మాజీ కౌన్సిలర్ ఊర గాయత్రి, చల్ల మల్ల నరసింహ, జర్నలిస్టు కందుకూరియాదగిరి, పేర్ల నాగయ్య, బాలస్వామి, దేవయ్య, మహేశ్వరి, పగుళ్ళ 4వెంకన్న, తన్నీరు వాసు, రవి,పూల మాలలు వేసి దీక్షలను ప్రారంబి ,ంచారు. 20 వ దీక్షలో. తెలంగాణ మహిళా వేదిక మహిళలువెలుగు వనిత, విజయమ్మ, చంద్ర కళ, సుగుణ షామియా, జకిరా, ముంతాజ్ హాలంబి లక్ష్మి, సుజాత, ధనమ్మ, రామలక్ష్మి , శ్యామల, శాహ నాజ్, వనమ్మ, లక్ష్మమ్మ, ఉమాదేవి, తదితరులు దీక్షలో కూర్చున్నారు.